## గ్యాన్ దూత్(మధ్యప్రదేశ్)

2000, జనవరిలొ మధ్యప్రదేశ్ లోనిధర్ జిల్లాలొని వివిధ గ్రావు పంచాయితీలతో చర్చించి కొంతవుంది కలిసి ఆరంభించిన పథకమే ఈ గ్యాన్ దూత్పథకం. ఇది తక్కువ ఖర్చుతో, స్వశక్తితో నిలదొక్కుకొని పనిచేసే సమాజపు స్వంతదారుగా ఉండి గ్రామీణ అవసరాలకనుగుణంగా పనిచేసే ఒక గ్రామీణ ఇంట్రానెట్ వ్యవస్థ(సూచనాలయాలు ). జనవరి2000 నుంచి ఇప్పటికి 35 కేంద్రాలను ఆరంభించారు. వీటిని ఆయా గ్రామాల్లోని నిరుద్యోగ యువతకి తగు శిక్షణనిచ్చి వారే నిర్వహించెలా ఏర్పాటు చేయడమైనది. ఈ సూచనాలయాలు (కియాస్కులు) ఆ యువతే స్వంతదారులు(సూచక్ లు)గా ఉంటారు. వివిధ సమీకృత సేవలకు ,యూజర్ ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ సేవల్లొ వ్యవసాయ సమాచారం , మార్కెట్ సమాచారం, ఆరోగ్యం, విద్య, స్త్రీల సమస్యలు, భూమీ స్వంతదారులకి సంబంధించిన వివిధ సమాచారాలు, వివిధ జిల్లా సంబంధిత అర్జీలు, పేదరిక నిర్మూలనవంటి ఎన్నో అంశాలు ఇందులో చోటు చేసుకొన్నాయి.

మ రిన్ని వివరాలకు : http://www.gyandoot.nic.in/

## దృష్టి(ఎంపి)

ప్రతిభారతీయ గ్రామాన్ని అనుసంధానం చేయడం

దృష్టి అనేది 2000 సంవత్సరంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక నిలదొక్కుకొని పనిచేసే వ్యవస్థ కోసం ఒక వేదికగా దీన్ని నిర్మించి అందుబాటులోకి తెచ్చింది. ఇన్ ఫర్మేషన్ కమ్యునికేషన్టెక్నాలజీలద్వారా గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం దీని ఉద్దేశ్యం.

దృష్టి అనేది ఒక గ్రామీణ నెట్ వర్క్. వివిధ సేవలను, అవసరమైన సమాచారాన్ని గ్రామీణ సమాజానికి ఐసిటి కేంద్రాలైన దృష్టి సూచనాలయాలనబడే కియోస్కులద్వారా అందించడం జరుగుతుంది. ఈ కియోస్కులను గ్రామాల్లో ఎంపిక చేసిన వారు సేవలను అందించి రాబడి పొందడమనే నమూనా ఆధారంగా నిర్వహిస్తారు. దృష్టి సాఫ్ట్ వేర్ వెబ్ సైట్- రెండూ కూడా ప్రభుత్వ సేవలను అందిస్తాయి. ఇంట్రానెట్ ఆధారిత సాఫ్ట్ వేర్ నుండి ధరలు, ఫిర్యాదులు, ఆదాయ, స్థానిక, కుల ధృవీకరణ పత్రాలను అందించడంతో సహా దాదాపు 14 విభిన్న పనులను చేస్తుంది.

దీని గురించి మరింత సమాచారానికి http://www.drishtee.com/ పై క్లిక్ చేయండి.

ఆధారం : http://www.ict4rd.net.in/projects.aspx?cat_id=5